
# చేదు నిజం



**మరణశయ్యమీద వున్న తండ్రి చివరిక్షణపు శాంతి. ఆమెకు నూరేళ్ళ అశాంతి. తండ్రి చివరికోరిక తీర్చడం తప్పా? ఒప్పా?**

"తమ్ముడూ!

వయస్సులో నీకంటే పెద్దవాడిని కావటం వల్ల ఈ ఉత్తరం వ్రాయడానికి పూనుకున్నాను. నీ చదువు పూర్తి అయిపోయింది. ఉద్యోగంలో ప్రవేశించావు. ఒక యింటివాడివి కాదగ్గ వయస్సూ, అర్హత నీకు వచ్చాయి. నీ జీవితాన్ని అన్ని విధాల సుఖమయం చెయ్యగల వ్యక్తి ఒకరు నాకు బాగా తెలుసు. ఆ వ్యక్తి సహచర్యంలో మీరు ఉభయులూ కూడా సర్వసుఖాలు పొందగలరని నాకు గట్టి నమ్మకం. ప్రత్యేకంగా సుజాతని గురించి వ్రాయవల్సిన అవసరంలేదు. నీవు కోరే చదువు, సంస్కారం అన్నీ ఉన్నాయి అన్ని విధాల మనకు కావల్సిన వ్యక్తి. నీవు ఈ సంబంధం చేసుకొంటే నేను ఎంతోషిస్తాను.

మీ వదిన ప్రసవించింది, ఆడపిల్ల కులాసా. ఆలోచించి వెంటనే సమ్మతి తెలియజేయి."

ఉత్తరం వ్రాయడం ముగించి వెనక్కు వ్రాలాను. క్రితంరోజు సంఘటన గుర్తుకు వచ్చింది.

◆ ◆ ◆

బస్సుకోసం రోడ్డుమీద వేచి ఉన్నాను. రమణి హాస్పిటల్లో ఉన్నది. ఇక్కడ పల్లెటూళ్ళో కాన్పు కష్టమయితే ప్రమాదమని నర్సింగ్ హోమ్‌లో చేర్చాను. అమ్మను, మామయ్యను ఉంచి వచ్చాను. ఏమయ్యిందో! ఇంతలో స్టేటు బస్సు వచ్చి ఆగింది. బడ్డీకొట్టు అప్పయ్య బస్సు దిగాడు వెళ్ళి ఎక్కబోయేసరికి కండక్టరు ఖాళీ లేదన్నాడు. 'ఒక మనిషిదిగినా ఖాళీ లేకపోవడమేమిటో?' అడుగుదామనుకొంటుండగానే, బస్సు వెళ్ళిపోయింది ఒక లారీ వెళ్తుంటే ఆపి చూశాను. అది టౌను వరకు వెళ్ళదుట వెంటనే వెళ్ళాలి, ఎలా? మనస్సు పరిపరి విధాల పోతున్నది. ఇంతలో మరో బస్సు వచ్చింది. ఖాళీ ఉన్నది. లోపలికి ఎక్కి టిక్కెట్టు తీసుకొన్నాను. ఆడవాళ్ళ ప్రక్క ఒక సీటు ఖాళీగా ఉన్నది. అందువలన నిలబడ్డాను "ఏమండోయ్, కరుణాకరరావుగారు!" ఆశ్చర్యంతో అటు తిరిగాను. ఆమె పిలుస్తున్నది. వెళ్ళికూర్చు

రచన:

"పద్మప్రియ"

న్నాను. అందరూ మా వంకే చూస్తున్నారు. నేను సిగ్గుతో తలవంచుకు కూర్చున్నాను ఆమె ఎన్నో ప్రశ్నలు వేస్తున్నది పెళ్ళి అయిందని చెప్పాను. 'పిల్లలా?' అన్న ప్రశ్నకు టౌనుకు వెళ్తున్న కారణం చెప్పాను. ఆమె వేసే ప్రతి ప్రశ్న నా హృదయపులోతుల్లో వేటినో కలచివేస్తున్నది. బాధతో, దుగ్ధతో జవాబులిస్తున్నాను. మనస్సు గతంలోకి మళ్ళింది.

◆ ◆ ◆

కాలేజిలో జూనియరుగ పరిచయమై స్నేహితురాలుగా హృదయములో స్థానమేర్పరచుకొన్న, ఆమెకు, నా ఆశయాల ప్రతిరూపానికి బీచిలో ఎన్నెన్నో ఆశలు కల్పించాను. మేము సినిమాలకు, షికార్లకు పోవడం స్టూడెంట్సుకు, లెక్చరర్సుకు వింతగా ఎంతో ఆశ్చర్యంగా కన్పించేది. మిత్రులకు నా భీరుత్వం తెల్సు గనక, ఇదంతా ఆమె ప్రోద్బలమేనని, నా ప్రమేయం తక్కువనీ అనుకొంటూండేవారు. ఏమైనా వివాహం గురించి చాలమందికి అనుమానం ఉండేది కాదు. మా పేర్లు గోడలపై కనపడ్డం చివరికి పాతబడిపోయింది ఇలా రోజులు దొర్లిపోయాయి పరీక్షలైన తర్వాత ఇంటికి వెళ్ళాలనిపించలేదు. నాన్న అనారోగ్యం బలవంతం చేసింది. ఒంటరిదైన ఆమెకు ధైర్యంచెప్పి, ఇంటికి వెళ్ళాను. వెళ్ళేసరికి వాతావరణం ఎంతో దుఃఖపూరితంగా కన్పించింది. నాన్న చావుబ్రతుకుల్లో ఉన్నారు. తన చెల్లెలి కూతుర్ని నాకిచ్చి చేయాలని ఆయన సంకల్పం. ఇది అందరకు తెల్సిన విషయం అత్తయ్య మరణసమయంలో నాన్న ఇచ్చిన మాట ఇది. ఆస్తి, పాస్తులు లేని రమణిని, అంత అందగత్తె కాని దాన్ని ఈ ఇంటికి తీసుకు వచ్చేవాళ్లు, తనుపోతే ఎవ్వరూ ఉండరని నాన్నకు తెల్సు. నేనెంతో చెప్పాలని ప్రయత్నించాను. నా ఆస్తి అంతా ఖర్చుపెట్టి అయినా ఆమెకు మంచివాడిని వెతికి పెళ్ళిచేస్తానని చెప్పాలని నా ప్రయత్నం. కాని, ఆయన కన్నీటికి, అందులోనూ ఆ చివరి సమయంలో ఎలా విలువనీయకుండా ఉండగలను. రాజుకు పరీక్షలు కాలేదని ఈ విషయం తెలియనీయలేదు. రమణిని చేసుకోవడానికి వాడిని ఒప్పిస్తానని నాన్నకు చెప్పాను మామయ్య అటూ, ఇటూ తిరుగుతున్నాడే కాని ఎటూ మాట వేయడంలేదు అమ్మ రోదనకు అర్థం ఏమో? నా జీవనజ్యోతికి సమాధానం ఏమని చెప్పుకోవాలి? నాన్న చివరి కోర్కెను అవునకుండా ఆయన్ని దుఃఖంతో చంపనా? బలహీన హృదయుణ్ణి నేను, ఏమి చేయాలి? ఆమె ఉంటే ఏమని సలహా ఇచ్చేదో? ఒప్పుకోమనేదేమోనని పించింది. "సరే" నన్నాను. గుళ్ళోపెళ్ళి జరుగుతుండగానే నాన్న పోయారు. ఆశీస్సులకు ఆయనవద్దకు వచ్చేసరికి కన్నుల్లో అశ్రువులతో, చిరునవ్వుతో, ఈ లోకంలో లేకుండానే, ఆశీర్వదించారు. అది నా చైతన్య జీవన ప్రవంత్రి ఆగిపోయిన దినం, తర్వాత నిర్లిప్తంగా రోజులు దొర్లిపోయాయి రెండు సంవత్సరాలుపైగా గడచాయి.

◆ ◆ ◆

(తరువాయి 17 వ పేజీ)

ఈ ఆలోచనలు తన మెదడులో వేళ్లు నాటుకొని మహా వృక్షమైపోయింది.

'సుజా- యిదెలావుంది చూడు' రామనాథం ఆమెను దగ్గరికి తీసుకున్నాడు. ధగ ధగా మెరిసిపోతున్న రాళ్ళ నెక్లెను.

గబగబా కొక్కెంతీసి ఆమె వెనుకగా వచ్చి మెడలో పెట్టాడు.

'ఎందుకింత ఖరీదు గిప్పుడు'

'అదేమిటి సుజా. ఈ సమయంలో ఆడవాళ్ళకు ఎన్నో కోర్కెలుంటాయట. మరి మరి తీర్చొద్దూ?' తల నిమురుతూ అన్నాడు.

'కోరికలు- నగలు, చీరలు, అవేనా, కోరికలు! అవైనా తన యిష్టమైనవి కొనుక్కోలేదు, కోరిక తీరుస్తారుట. నా యిష్టమైన చీర కట్టుకొని నా కిష్టమైన స్నేహితులింటికి ఒక్కర్తినీ గాలిలో తేల్తూ వెళ్ళాలనుంది నా కమిత యిష్టమైన ఎమ్. ఏ. చదవాలనుంది నా కిష్టమైన ఉద్యోగం చెయ్యాలనుంది. నా యిష్టమొచ్చట్టు ఉండటానికి రెండురోజులు లవుతిస్తారా ఇవి యివే, నాకోరికలు అంతే కాని ఈ ఉరిత్రాడు కాదు. తీరుస్తారా" నోటిదాకావచ్చి ఆగిపోయాయి సుజాతకీ మాటలు. సుజాతా ఆడదానికి వ్యక్తిత్వం లేదు. లేదు. లేదు.

ఏడుస్తూ నిద్రపోయిన సుజాతకు కొడుకు అమ్మా అని పిలవటంతో తెలివి వచ్చింది.

'ఏం నాయనా'

'ఏమాలోచించావమ్మా'

'మధూ. ఎన్నిసార్లు చెప్పాలి నీకు. చదువుకున్న ఆడదానికి వ్యక్తిత్వం ఎక్కువనాయనా ఆమె మనసులో అనేక రకాల కోరికలుంటాయి. పురుషుడు ఈ ఆధిక్యతను సహించలేడు. చదువువల్ల మనోవికాసం, దానివల్ల తెగింపు వస్తుంది. కాబట్టి చదువుకోకుండా పల్లెటూరిలో పెరిగిన బీదపిల్లవుతే ఆత్మను సులభంగా చంపుకోగలదు. ఇంత క్షోభ అవసరముండదు వెళ్ళు' ఆజ్ఞాపించింది

'అమ్మ మనస్తత్వ మేమిటో అంతుపట్టని మధు నిజమే ఎంత చదువుకున్నా ఆడదానికి "కామన్‌సెన్సు" ఉండదు అనుకొంటూ వెళ్ళిపోయాడు. ★

## ★ చేదు నిజం ★

(12 వ పేజి తరువాయి)

ఆలోచనలకు అంతరాయం కలిగింది. "నే నడిగేదేమిటి, నువ్వు చెప్పేదేమిటి?" అన్న ప్రశ్న నన్ను మత్తులోనుండి మేల్కొల్పింది. బౌను దగ్గరపడుతున్నది నేను ఆమెను ఒక్క ప్రశ్న కూడా వేయలేదు, ఇంతవరకూ "అయితే, అప్పట్నుంచీ ఏం చేస్తున్నావు? ఓయ్యే ఎంతవరకు వచ్చింది? థర్డియరా?' అని అడిగాను. ఆమె నవ్వింది. 'లేదు, మానేశాను అప్పుడే'. 'పెళ్ళయిందా?' రెండు గంటలు కలిసి బస్సులో ప్రయాణంచేస్తే, ఇప్పటికి అడిగానని కాబోలు నవ్వింది కాని ఆ నవ్వులో ఇదివరకటి రత్నాలులేవు. 'పెళ్ళి చేసుకోలేదు, నీవంటివాడు మరొకడు దొరకలేదు!' సిగ్గుతో తలవంచుకున్నాను. ఆమె ముఖంకేసి చూడలేక అడిగాను. 'మరి ఏమి చేస్తున్నావు?' 'నర్సు ట్రయినింగయ్యాను. ఇప్పుడు ఇక్కడే జనరల్ హాస్పిటల్‌లో పని చేస్తున్నాను." బుర్ర తిరిగిపోయింది 'లక్షాధికారిణియైన ఆమె నర్సుగా పనిచేస్తోందా? పైగా నావంటివాడు దొరకక పెళ్ళిచేసుకోలేదా? ఇదేమిటి?' ప్రశ్నలతో మథనపడుతూ కూర్చున్నాను. బస్సు గమ్యం చేరింది. ఇద్దరి గమ్యమూ అదే. కాని ఆమె అటు, నేను ఇటు. 'మరి ఉంటాను, హాస్పిటల్‌కు వస్తే కలుసుకోవచ్చుగా?' 'తప్పక!' సుజా వెళ్ళిపోయింది. ఒకప్పటి నా జీవనజ్యోతి ఈమె. కాని, ఇప్పుడు! ఎంత తేడా? ఇంతకూ రమణికి ఎలా ఉన్నదో?' అడుగడుగునా అనుమానాలు పీడిస్తున్నవి. సుజాతకు చేసిన అన్యాయం రమణిపట్ల నాకు ఆందోళనను పెంచాయి. అస్పత్రికి చేరేసరికి మామయ్య ఎదురువస్తున్నారు. 'ఆడపిల్లోయి!' నవ్వుతున్నాడు. హాయిగా నిట్టూర్చాను. నర్సింగ్ హోమ్‌లో తల్లీ పిల్లలను చూశాను. డాక్టరు అక్కడనే ఉన్నది. ఆమెకు కృతజ్ఞతచెప్పి బయటకు వచ్చాను. అమ్మ ఏవో పోలికలు చెబుతున్నది. బిడ్డను గురించి.

రాత్రి చాలసేపటివరకు నిద్ర పట్టలేదు. నావంటివాడు దొరకక పెళ్ళిచేసుకోని ఆమె కన్నుల ముందు నిలిచింది. నేను పెళ్ళిచేసుకొని నా బ్రతుకు నేను బ్రతుకుతున్నాను. కాని ఆమె? ఇలా ఉన్నది. ఏమైనా నామాట కాదనదు. ఆలోచన్లు ఆపుచేసి తమ్ముడికి ఉత్తరం వ్రాశాను.

◆ ◆ ◆

నిజం, సుజా ఎంత మంచిది! అన్నాళ్ళు నేను తనతో కల్సి తిరిగినా తనపై చనువు తీసుకోనీయలేదు మా వివాహం ఖాయమని ఆమె నమ్మింది కాని, తనపై అధికారాన్ని అప్పటివరకు ఇవ్వనన్నది తమ్ముడు రాజు సుజాతను చేసుకొంటే ఎంతో సుఖపడతాడు. ఆమెకుకూడా నేను చేసిన అన్యాయం ఈ విధంగా సమసిపోతుంది.

అలా అనుకొన్న తర్వాత తెల్లవారుఝామున హాయిగా నిద్రపోయాను. మర్నాడు సుజాను కలుద్దామనుకొన్నాను కాని, వీలుపడలేదు ఊరు వెళ్ళి వచ్చారు. రమణిని ఇంటికి తీసుకువెళ్ళ వచ్చునన్నది, డాక్టరు. సుజాతతో పెళ్ళివిషయం మాట్లాడదామని వెళ్ళాను. అప్పుడే డ్యూటీ అయిన సుజా నేను నర్సింగ్ హోం నుండి ఇంటికి కల్సి వెళ్ళాము. ఇంట్లో ఆమె, వంటమనిషి ఇద్దరే ఉన్నారు. ఆమె గదిలోగల పుస్తకాల దొంతర్లు నా జీవితాన్ని, నన్ను పరిహసించాయనిపించింది.

"మీ ఆఫీసులో ఎంతమంది పనిచేస్తున్నారు"— ఒక మిత్రుడు అడిగాడు మేనేజరును.

"ఎంతమందో నా సగము పైచిలుకు" అన్నాడు మేనేజరు తాపీగా.

తర్వాతనే ఉన్న పూజ గది చూచి వింత పడ్డాను. హాలులోకివచ్చి కూర్చున్నాము. కాఫీ త్రాగిన తర్వాత ఆమె అడిగింది." ఏమి కరుణా! మీ ఆవిడ ప్రసవించిందా?' ఎన్నో జన్మల తర్వాత విన్నాననిపించింది, ఆ పిలుపు. 'ఆడ పిల్ల' అని చెప్పాను. ఎందుకో ఆమె ముఖం చిన్నబోయింది 'ఆడపిల్ల అంటే ఆడవాళ్ళకుకూడా లోకువేనా?' అన్నాను. అలా అనుకొన్నానని అనుకున్నావా? కరుణా!' అన్నది. మాట్లాడలేకపోయాను. తర్వాత ఎన్నో అడిగింది. ఏమో చెప్పాను. చివరికి చెప్పాను.' సుజా! మనం కల్సి తిరిగాం, చనువుగా. స్నేహితులుగా ఉన్నాం. చిర కాలం అలాగే ఉండిపోదాం. మన మధ్యలో అప్పట్లో ప్రేమ ప్రవేశించింది. కాని, ఇలా పరిణమించింది కారణం నీకు చెప్పాను. నీవు అర్థంచేసుకొన్నావు మనస్నేహాన్ని బంధుత్వంగా మార్చుకోలేకపోయాం, అప్పుడు. ఇప్పుడు వీలున్నది. నామాట ఎవరూ కాదనరు. ఏమంటావు?' ఆమె ఆశ్చర్యంతో విన్నది. 'ఏమిటి అంటున్నావు?' అన్నది. 'నీవు నా తమ్ముణ్ణి చేసుకోకూడదూ? ఎంతో బావుంటాడు. నాకన్నాకూడా. ముఖ్యమైన విషయం, అతనిది నిర్మల హృదయం. నామాట కాదనడు.' నిశ్చలంగా, నిశ్చయంతో చెప్పాను. ఆమె నవ్వింది. అదే నవ్వు. నిర్లిప్తపు అవధులు దాటిన నవ్వు నైరాశ్యపుగూడులోని నవ్వు. కోర్కెలకు, కాంక్షలకు అతీతంగా కన్పించే నవ్వు.' 'నేను నర్సుగా చేరాను, కారణం అర్థంచేసుకోలేదా? నాకు పెళ్ళి చేసుకోవాలని లేదు. నిన్ను బాధపెడుతున్నానేమో, కాని అసలు విషయం ఇది. నీకు అర్పించిన నా హృదయం మరొకరికివ్వడానికి నాకు అధికారంలేదు. శరీరం ఇలా రోగుల సేవలో అంకితమైపోవాలని నానిశ్చయం. దీనికి వ్యతిరేకం చెప్పకు. నీ సూచనకు వ్యతిరేకం చెప్పినందుకు బాధపడకు. తీరికగా కూర్చుని ఆలోచిస్తే నాహృదయం నీకు అవగతమవుతుంది. ఏమంటావు, కరుణా!' స్థాణువునయ్యాను. స్తంభించిపోయిన నామనస్సు దేనినీ అవగతంచేసుకోలేకపోతున్నది 'సెలవు 'సుజా!' 'మరి ఆమె ముఖం చూడలేను. ప్రేమ ఇంత పిచ్చిదా? భగవంతుడా, నా నేరానికి ఏమిటి శిక్ష? ఆమె జీవితం ఇలా మోడుచేసి వేశానే!' దుఃఖంతో, ఆవేదనతో పరితప్తమైపోయినది, నా హృది. రమణిని, అమ్మను తీసుకొని ఊరికి తిరిగి వచ్చేశాను.

ఇంటికి వచ్చేసరికి రాజు ఉత్తరం వచ్చి ఉన్నది. 'అయ్యో, ఇతడిని శాసించి ఈ వివాహానికి ఒప్పించాను. ఇప్పుడు ఇతనికి ఏమి వ్రాయాలి? వణుకుతున్న చేతుల్తో ఉత్తరం చూశాను.

"అన్నయ్యా!

మన మధ్యగల అన్నదమ్ముల రక్తబంధం మించి, మిత్రులుగా సాన్నిహిత్యం ఉన్నది. నీ హృదయం నాకు తెల్సు. నీశాసనం నాకు శిరోధార్యం. ఏ విషయంలోనైనాసరే, నీవు ఏది వ్రాస్తే మాత్రం, నేను కాదనగలను?

నీ కాలేజి ప్రణయగాథ నాకు తెల్సు. అందరి యువకులవలెనే నీకూ ఒక యువతిపట్ల అనురాగం కల్గింది. గాఢంగా ప్రేమించావు. జీవితం అంటే నీకు సరిగా ఇప్పటికీ అర్థం కాలేదు. కాకపోతే నీవు ఆమెను కాదని వదినను చేసుకొని ఉండవు. నాన్న కోర్కె శిరోధార్యమే. కాని ఎంతవరకు? అది నీ వరకు పరిమితం. మరొకరి జీవితం నీది కాదు గదా! కాని, నీవ్యక్తిగతమైన సుఖం కోసం నీవు ప్రేమించిన స్త్రీని వదలివేశావు. మన తండ్రి చివరిక్షణపు శాంతి, ఆమెకు నూరేళ్ళ అశాంతి. నీవు లేకున్నా రమణి బ్రతుకగలదు, కాని ఆమె? యాంత్రికమైన నీ జీవితం ఇక్కడే, ఈ నీచమానవపరిధుల్లో ఇలాగే సాగిపోతుంది. కాని ఆమె?

బాధతో ఏవో వ్రాస్తున్నాను. ఆమె అంటే సుజాత, నీ ప్రేయసి. నాకు తెల్సు. నీకు ఆశ్చర్యంగా ఉన్నదా? అమాయకుడా? లోకం గుడ్డిదనుకొంటున్నావా? లేదు, నీవు కళ్ళుమూసుకొన్నావు, అందరూ కళ్ళు తెరుస్తున్నప్పుడు. నేను పెద్దవాడినై పోయాననిపిస్తున్నదా? అదికాదు, నీవు పెరగలేదు.

ఆమెపట్ల నీకన్నా నాకు సానుభూతి ఎక్కువ ఉన్నది, అన్నా! నీవు స్త్రీని అర్థంచేసుకోలేదు. కనీసం సుజాతనుకూడ. నర్సు ట్రెయినింగవుతున్నప్పుడు ఆమె ఇక్కడకు వచ్చింది. నీ ప్రేమగాథ ఆమెను ఇక్కడ కూడా వేధించింది. కాని ధైర్యవతి, గుణవతి అయిన ఆమె ముందు లోకం సిగ్గుతో తలవంచుకొంటుంది. ఆమె నా ఆదర్శమూర్తిగా నా హృదయంలో స్థానం ఏర్పరచుకొన్నది ఆమెనే వివాహం చేసుకోమని నీవు వ్రాశావు.

ఇదంతా నీవు బాధలేకుండా నన్ను అర్థంచేసుకోవాలని వ్రాశాను. నా నిశ్చయం నీకు ప్రతివిషయంలోనూ అనుకూలంగానే ఉంటుంది. కాని, అన్నా! వివాహంకూడా ఒకరి ఇష్టంపై ఆధారపడి చేసుకోవాలా?! ఎంత చిత్రం! ఈ విషయంలో నిన్ను కాదంటున్నందుకు క్షమించు, కమలతో కల్సి వస్తున్నాను, నాల్గు రోజుల్లో. మా వివాహం మీ అందరకు సమ్మతమైతే ఆశీర్వదించుదురుగాని. లేకుంటే, లోకం విశాలమైనదని గుర్తుచేస్తున్నందుకు క్షమించు. నన్ను అర్థంచేసుకో. ఉంటాను...'

★

అణువును బ్రహ్మాండంగా
వికసింపజేసేది నవల

బ్రహ్మాండాన్ని అణువులో
బిగించేది కవిత

—బోయి భీమన్న